ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కుమరం భీం జిల్లా వార్తలు

శనివారం 12 జూలై 2025

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్‌జెండర్ల ఉపాధి పునరావాస పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ సంక్షేమాధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్, ఫొటో, వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్‌బ్యాగ్, టైలరింగ్, లాజిస్టిక్ రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల ట్రాన్స్‌జెండర్‌లు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

షీ టీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సునిత మాట్లాడుతూ విద్యార్థినులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవ్‌టీజింగ్, వేధింపుల సమస్య ఉంటే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగబాబు, షీ టీం సభ్యులు బి.రమాదేవి, స్వప్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎన్నికలు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్నామని జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి వ్యవహరించనున్నారని తెలిపారు. ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.

కూరగాయల ధరలు పైపైకి

- పెరిగిన టమాటా, ఉల్లి ధరలు
- స్థానికంగా తగ్గిన సాగు
- సామాన్యులపై భారం

కూరగాయల ధరలు పైపైకి వెళ్తున్నాయి. ముఖ్యంగా టమాటా, ఉల్లిగడ్డ, ఇతర కూరగాయాల ధరలు పదిహేను రోజులుగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యులపై భారం పడుతోంది.



ఆసిఫాబాద్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఆసిఫాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కూరగాయల ధరలు పెరుగుతుండడంతో సామాన్యులపై భారం పడుతోంది. పదిహేను రోజుల్లో ధరలు బాగా పెరిగాయని ఇలా అయితే ఏం తినాలని సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో ఓ వైపు వర్షాలు కురుస్తుండడంతో దిగుబడులు తగ్గి కూర గాయల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. రోజురోజుకు ధరలు పెరిగిపోవడంతో సామాన్యుడిపై ఆర్థిక భారం పడుతోంది. ఏటా ఆషాఢం, శ్రావణమాసాల్లో ఇదే పరిస్థితి నెలకొంటుంది. వర్షాభావ పరిస్థితుల కార ణంగా ప్రస్తుత సీజన్‌లో స్థానికంగా దిగుబడి తగ్గింది. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

సాగు అంతంతే..

జిల్లాలో కూరగాయాల సాగు అంతంత మా త్రంగానే ఉంది. వరుస నష్టాలతో ఏటేటా కూరగా యాల సాగుకు రైతులు దూరమవుతున్నారు. పెట్టుబ డులు పెరగడంతో కూరగాయాల సాగుకు రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల ధరలు పెరిగిపో యాయి. జిల్లాలో రైతులు కూరగాయల పంటలు సాగు చేసిన పంట నిల్వలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో మార్కెట్ లో పంటను తక్కువ ధరలకే విక్రయించాల్సిన పరి స్థితులు నెలకొన్నాయి. రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి హోల్‌సెల్ వ్యాపారులు ధరలు పెంచి చిరు వ్యాపారులకు విక్రయి స్తున్నారు. దీంతో ధరలు అమాంతంగా పెరుగుతు న్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. దీనికి తోడు జిల్లాలో పంటల సాగు తగ్గడంతో పొరుగు రాష్ట్రాల నుంచి కొన్ని రకాల కూరగాయలను దిగుమతి చేసుకొని వ్యాపారులు చిరు వ్యాపారులకు విక్రయిస్తుం డడంతో కూడా ధరలు పెరిగిపోతున్నాయి.

ప్రస్తుతం కూరగాయల ధరలు(రూ. కిలోకు)	
పచ్చిమిర్చి	100
టమాటా	40
బీరకాయ	80
చిక్కుడు	80
కాలిఫ్లవర్	100
కాప్సికం	80
క్యారేట్	80
కాకరకాయ	60
క్యాబేజీ	40
వంకాయ	40
బెండకాయ	60
అలుసంద	40

సామాన్యులకు భారం..

వర్షకాలం ప్రారంభమై నెలరోజులు గడిచినా కూరగా యల ధరలు తగ్గక పోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. క్రమంగా ధరలు పెరుగుతుండడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా బారం పడుతోంది. నెల క్రితం కిలో టమాటా రూ. 20 ఉండగా ప్రస్తుతం రూ. 40కు చేరుకుంది. పచ్చిమిర్చి కిలో కు రూ. 60 ఉండగా ప్రస్తుతం రూ. 100కు చేరుకుంది. అలాగే చిక్కుడు, కాకరకాయ, కాప్సికం, బెండకాయ, క్యాబేజి, బీరకాయ, అలుసంద తదితర కూరగాయల ధరలు మండిపోతున్నాయి. జిల్లాలో జూన్‌లో సాధా రణ వర్షాలు కురిశాయి. అక్కడక్కడ టమాటా ఇతర కూరగాయల సాగు కోసం రైతులు నారు పోశారు. జూలైలో సమృద్ధిగా వర్షాలు కురిస్తే ఆ పంటలు ఆగస్టు చివరి వారం వరకు చేతికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అప్పటి వరకు కూరగాయల ధరల పరిస్థితి ఇదే విధంగా ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు.

ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి..

- పావని, గృహిణి, ఆసిఫాబాద్



కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా భారంగా మారింది. ఓ వైపు పిల్లల చదువులు, మరో వైపు అనారోగ్య సమస్యలతో ప్రజలు సతమత మవుతున్నారు. ప్రస్తుతం కూరగాయాలు, నిత్యావసరా ల ధరలు పెరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



ఇంటి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కాగజ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కాగజ్‌నగర్ మండలం ఎన్జీవోస్ కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పనులు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. అలాగే నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎంపీడీఓ ప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం ఎంఈవో ప్రభాకర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సాయికృష్ణ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలు ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నాయని, వీటిని నియంత్రించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు పూర్తి స్థాయిలో లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తిక్, దేవి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో సీతారాం

దహెగాం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో సీతారాం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులకు సక్రమంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. పీహెచ్‌సీలో ల్యాబ్, మందుల గది పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అశ్విని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే లక్ష్యం

వాంకిడి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో జిల్లాలో ఏడు వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరయ్యాయని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వకుండా నిరుపేదలను మోసం చేసిందన్నారు. వాంకిడి మండలానికి 389 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. రూ.1450 డీడీ కట్టకుండానే లబ్ధిదారులకు ఇసుకను ప్రభుత్వం అందిస్తుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఇప్పటికే కోట్ల రూపాయల వెచ్చించి సీసీ రోడ్లు నిర్మించా మని తెలిపారు. సమావేశంలో నాయకులు నాగభూషణ్, సంతోష్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నియంత్రించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ

సిర్పూర్(టి), జూలై 11(ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల నియంత్రణకు అందరు పాటు పడాలని డీఎస్పీ రామానుజం అన్నారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. లేనట్లయితే కుటుంబాలు నాశమవుతాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎస్సై కమలాకర్, ఏఎస్సై రాములు, క్రీడాకారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం

రెబ్బెన, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంబాలలో శుక్రవారం జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్యా రమేశ్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారు త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవాజీ, రత్నం ఆనంద్‌రావు, సత్తయ్య, సుబ్బారావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

కౌటాల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఎంఈవో హనుమంతు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆదివాసీల అభ్యున్నతికి కృషి

సిర్పూర్(యు), జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల అభ్యున్నతికి మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గోడం రామారావు కృషి చేశారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో గల మాజీ మంత్రి గోడం రామారావు విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం పలువురు పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, మాజీ సర్పంచులు అర్క నాగోరావు, పెందోర్ నాగోరావు, ఆత్రం ఓంప్రకాష్, ఆత్రం రాజేశ్వర్‌రావు,వీటీడీఏ మండల చైర్మన్ కుమ్ర భీంరావు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి

కాగజ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. కాగజ్‌నగర్ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు ప్రతి ఒక్కరూ నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ గోగుల సురేష్ కుమార్, లక్ష్మణ్, జలపతి, వసతి గృహ సంక్షేమ అధికారి ఆర్ కవిత, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పవర్‌గూడ, జండాగూడ, లేండిగూడ తదితర గ్రామాల్లో మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామీణ ప్రజలకు వివరిస్తు సాధ్యమై నంత వరకు ఎక్కువ గా మొక్కలు నాటాల ని సూచించారు. ఉపాధి సిబ్బంది గ్రామా ల్లో పర్యటించి పొలం గట్లు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని కోరారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏపీవో నగేష్, ఎంపీవో మోహన్ తదితరులు పర్యవేక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు రెండు వేలకు పైగా మొక్కలు నాటాలని అధికారులు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, కోటేష్, మార్కెట్ డైరెక్టర్ పంద్ర షేకు తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్సై అనీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎంపీడీఓ అల్బర్ట్, ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్‌తో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జైనూర్‌లో మొక్కలు నాటుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఎమ్మెల్యేను కలిసిన ఎఫ్‌డీవో

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ అటవీ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవిదాస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ అటవీ సంపద పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిగినట్లు తెలియగా పురోగతికి కలిసి కట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఓటు నమోదు చేసుకోవాలి

సిర్పూర్(టి), జూలై 11(ఆంధ్రజ్యోతి): అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రహీముద్దీన్ అన్నారు. రైతు వేదికలో శుక్రవారం బీఎల్‌ఓలకు ఓటరు నమోదుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫాం నెం.6, 7, 8, నమోదుపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీలు బక్కయ్య, ఎంఆర్ఐ ప్రశాంత్, గోపాల్, స్వాతి, ఇమ్రాన్, వాజీద్‌లు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ పరందాములు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాల సాధన కోసం వర్షవాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న వర్షవాస్ కార్యక్రమాల తీరుపై పరిశీలనకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మాట్లాడారు. మూడనమ్మకాలను విశ్వసించకుండా అంబేద్కర్, బుద్ధుడు చూపిన సన్మార్గంలో నవడానికి ప్రజలను సమాయత్తం చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే జిల్లాలో పర్యటన నిర్వహిస్తున్నామన్నారు. బుద్ధుడితో నా ప్రయాణం అనే తెలుగు సాంస్కృతిక నాటకాన్ని ప్రజలు తప్పకుండా చూడాలని కోరారు. అనంతరం జిల్లా కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, బాలాజీ, సునీల్, అశోక్, తుకారాం, తిరుపతి, శ్యాంరావు, జయంత్‌కుమార్, సంతోష్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరించాలి

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు అన్నారు. మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధవిహార్‌లో బుద్ధ అండ్ ధమ్మ గ్రంథ పఠన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ వారిచే నిర్వహించిన బుద్ధుడితో నా ప్రయాణం నాటిక ఆకట్టుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి వీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు మాట్లాడుతూ బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులను ఆయన అభినందించారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

దహెగాం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై విక్రమ్ అన్నారు. దహెగాం పోలీసు స్టేషన్‌లో కుంచెవల్లి వాలీబాల్ జట్టుకు వాలీబాల్ కిట్టును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తూ చదువుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. శారీరక, దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకవచ్చన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం పోలీసు స్టేషన్ ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం



ర్యాలీ నిర్వహిస్తున్న మెడికల్ కళాశాల విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని మెడికల్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జనాభా పెరుగుదల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ రషీద్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న జీసీడీవో శకుంతల

బెజ్జూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జీసీడీవో శకుంతల అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పరిసరాలు, వంట గది పరిశీలించారు. వర్షాకాలం కావడంతో విద్యార్థులకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోడిగుడ్లు పెట్టడం లేదని విద్యార్థులతో తెలుపగా వార్డెన్ శ్రీనివాస్‌ను ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. సరఫరా లేక పోవడంతో పెట్టడం లేదని చెప్పగా విద్యార్థులకు కొనుగోలు చేసి పెట్టాలన్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు.

వైద్య సిబ్బంది ర్యాలీ

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని వైద్య సిబ్బంది శుక్రవారం అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యూబెక్టమీ, వ్యాసెక్టమీ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసిద్, డాక్టర్ వినోద్, డీవైడీఈఎంవో రవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలు

ఆసిఫాబాద్, జూలై 11(ఆంధ్ర జ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో పద్మ శాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్ర వారం ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి మహిళా సం ఘం సభ్యులు పుష్పలత, సునీత, జయ, క్రాంతికుమారి, రేవతి, పుష్పల త, సుజాత, లహిరి, రోషిని, శోభ, రక్షిత, ఉమా, రజిని, రమ, అనసూర్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

జీవో 49ని ఉపసంహరించుకోవాలి

తిర్యాణి, జూలై 11(ఆంధ్రజ్యోతి): జీవో 49ని ఉపసంహరించుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డివిజనల్‌అధ్యక్షుడు సు భాష్ అన్నారు. స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కారిడార్‌గా మార్చాలనుకోవడం తగదన్నారు.

ఇక్కడి ఆదివాసులు, బడుగు, బలహీనవర్గాల జీవన హక్కులకు కాపాడాలన్నారు. జీవో 49ని ఉపసం హరించుకోకుంటే లేనట్లయితే ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు భగవం తరావు, దర్ము, భాస్కర్, సోనేరావు, అచ్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దోమల రొద.. కరువైన నిద్ర



- మూలకు చేరిన ఫాగింగ్ యంత్రాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జైనూర్/లింగాపూర్/సిర్పూర్(యు), జూలై 11 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల ముప్పు పొంచి ఉంది. ముఖ్యంగా దోమలతో ఈ ప్రమాదం ఎక్కువ. దోమలను నివారించడానికి గ్రామ పంచాయతీలకు అందజేసిన ఫాగింగ్ యంత్రాలు సిబ్బంది పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా మారాయి. వానలకు గతంలో నీరు నిలువ ఉండడం, మురుగు కాలువల్లో అపరిశుభ్రత కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి. తరుచు విద్యుత్ సరఫరాలో అంతరా యం కారణంగా రాత్రి పూట దోమల రొదతో నిద్ర పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. నాలు గేళ్ల కిందట పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన ఫాగింగ్ యంత్రాలు మూలకు చేర డంతో దోమల నివారణ సాధ్యం కావడం లేదు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు దాటినా ఇప్పటి వరకు గ్రామాల్లో ఫాగింగ్ చేయడం లేదు. ఫలితంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతు న్నారు.

పలు గ్రామ పంచాయతీలకు అందజేసిన ఫాగింగ్ యంత్రాలు మర మ్మతులకు గురయ్యాయని, పని చేయడం లేదని గ్రామ కార్యదర్శులు చెబు తున్నారు. పలుమార్లు మార్లు మరమ్మతులు చేసిన ప్పటికీ సరిగా పని చేయక పోవడంతో వాటిని పక్కన పెట్టేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దోమల నివారణకు పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై నిలిచిన మురుగునీరు


నిరుపయోగంగా ఫాగింగ్ యంత్రం

డ్రైనేజీలు అంతంత మాత్రమే..

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో చాలా చోట్ల సీసీ రోడ్లు ఉన్నా డ్రైనేజీల సదుపాయం అంతంత మాత్రం గానే ఉంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. స్థానికులే ఇళ్ల ముందు గుంత తవ్వుకు ని వృధా నీటిని కాలువల్లోకి చేరేలా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. కాలువల్లో రోజుల తరబడి నిలిచిన నీరు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతు న్నాయి. అధికారులు గ్రామాల్లో పర్యటించే క్రమంలో రోడ్ల పక్కన సున్నం పోసి పనై పోయిందనేలా వ్యవహరిస్తున్నారు. కానీ బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు మరమ్మతులకు గురైన ఫాగింగ్ యంత్రాలను వినియోగంలోకి తీసుకోరాడంతో పాటు నిర్వాహణకు రసాయనాలు, డీజిల్, పెట్రోల్ కోసం అవసరమైన నిధులు వెంటనే గ్రామ పంచాయతీలకు కేటాయిం చాలని ప్రజలు కోరుతున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

బెల్లంపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 33వ వార్డు హనుమాన్ బస్తీలో శుక్రవారం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా సామగ్రి కాలిపోయింది. హనుమాన్ బస్తీకి చెందిన విష్ణుభక్తుల కిషన్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా వాషింగ్ మిషన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు గమనించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. స్థానికులు మంటలను ఆర్పివేశారు. అలా గే 33వ వార్డులో పలు ఇళ్లలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పలు వస్తు వులు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి రూ.50వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆర్ఐ రమేశ్, కాంగ్రెస్ నాయకులు పోలు శ్రీనివాస్ పరిశీలించారు.

పెద్దవాగులో ఒకరి గల్లంతు

కాగజ్‌నగర్ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండ లంలోని అందవెల్లి పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో శుక్రవారం సాయంత్రం ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఈసగాం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యార్థులకు హాస్య రచన పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శృతి మించక ముందే దూరంగా ఉండండి అనే అంశం మీద జిల్లా స్థాయి హాస్య రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి డి దివ్య(తెలంగాణ మోడల్ స్కూల్)కు రూ.500, ద్వితీ య బుమతి తౌఫిక్(తెలంగాణ మోడల్ స్కూల్)కు రూ.300, తృతీ య బహుమతి ఇ రాజ్యలక్ష్మి(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)కు రూ.200 నగదు బహుమతులు సాధించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, వెంకట్రావు, శేఖర్, ప్రధా నోపాధ్యాయులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

రెబ్బెన, జూలై 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ సీలకు 42 శాతం కేటాయించడిన్ని హర్షిస్తూ శుక్రవారం రెబ్బెనలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభి షేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కల్పిస్తూ క్యాబినేట్ సమావే శంలో తీర్మానం చేయడం హర్షణీయమని కొనియాడారు. కా ర్యక్రమంలో నాయకులు సుదర్శన్ గౌడ్, సోమశేఖర్, గంటుమేర, సాయి, చిరంజీవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

సిర్పూర్(టి), జూలై 11(ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మహేష్, శ్యాంరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కార్యవర్గం

కెరమెరి, జూలై 11(ఆంధ్రజ్యోతి): కెరమెరి మండల బీఆర్ఎస్ కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా అంబాజీ, ఉపాధ్యక్షులుగా దండు, సకారాం, ప్రధానకార్యదర్శిగా నిసార్‌అహ్మద్, సంయుక్తకార్యదర్శులుగా రాజ య్య, బీంరావు, కోశాధకారిగా మధుకర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో మాజీఎంపీపీలు కలాం, మోతిరాం, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ సంఘం చైర్మన్ శంకర్, నాయకులు యూనుస్‌లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలువడంతో ఆమె వారిని అభినందించి సన్మానించారు.

పరిశుభ్రత పాటించాలి

ఆసిఫాబాద్, జూలై 11(ఆంధ్రజ్యోతి: వార్డులో పరిశుభ్రత పాటిం చాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ సిబ్బందికి సూచించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని 4, 5, 9, 10 వార్డులలో మున్సిపల్ కమిషనర్ గజానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు శానిటేషన్ పరిశుభ్రతలో పట్టణంలో ముందంజలో ఉండాలని శానిటేషన్ ఇన్స్ పెక్టర్ రాజుకు సూచించారు. కార్యక్రమంలో వార్డు అధికారి భద్ర య్య, ఆనందం, టీఎంసీ అరుణ, శ్రీలక్ష్మి, శ్రీలత, రమ, లక్ష్మి, రాధా, శంకర్, సందీప్, శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత చెక్ అందజేత

ఆసిఫాబాద్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ షేక్ అక్తార్ కుటుంబానికి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు రూ.8లక్షల భద్రత చెక్‌ను డీపీఓ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సంద ర్భంగా హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి పోలీసుశాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్ల ను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా శక్తి సంబరాలు

జైనూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి: మండలంలోని డబోలి గ్రామ పంచాయతీలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఐకేపీ ఉద్యోగులు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి కళాజాతా టీం లీడర్ జాదవ్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివాసీ భాషలో పథకాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి తెలి పారు. కార్యక్రమంలో ఏపీఎం రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రెబ్బెన, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం ఇందిరానగ ర్‌లో దుర్గం సునిత అనే దివ్యాంగురాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా మహంకాళి ఆలయ అర్చకుడు దేవర వినోద్ బాధిత కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు అందజేశారు. గ్రామం లో ఎవరు చనిపోయిన కూడా దహన సంస్కారాలకు దేవస్థానం నుంచి అర్చకుడు ఐదు వేల రూపాయలు అందజేస్తున్నారు. కార్యక్ర మంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు మోడం తిరుపతి గౌడ్, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నివాసాలకు పట్టాలు ఇవ్వాలి


సీఎండీకి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ప్రాంతమైన శ్రీరాంపూర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని బీజేపీ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి సీఎండీ బలరాంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా సింగరేణి ప్రాంతంలో శాశ్వతంగా ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న పేదలకు గూడు లభించినట్లు అవుతుందన్నారు. ఈ మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలని విన్నవించారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు పేపర్లకే పరిమితం కాగా ఎలాంటి పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సింగరేణి ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేసి అనారోగ్యం బారిన పడిన వారు సైతం నిబంధనల ప్రకారం వారికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, ముకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు


పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

కెరమెరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కోసం రైతులు పడిగాపు లు కాస్తున్నారు. సహకార సంఘంతో పాటు ఇతర సొసైటీలలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉండడం లేదు. దీంతో రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతు న్నారు. మహిళా రైతులు సైతం రోజూ ఎరువుల కోసం పీఏసీఎస్ వచ్చి నిరాశతో వెనుతిగి పోతున్నారు. అధికారులు సరిపడా యూరియా అందజేయాలని కోరుతున్నారు.

కుమరం భీం ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తివేత


మూడు గేట్ల ద్వారా నీటిని వదులుతున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎగువన కురు స్తున్న వర్షాలకు కుమరం భీం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 243 మీటర్ల గాను ప్రస్తుతం 237.90 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టులోకి 2170 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు మూడు గేట్లు ఎత్తి 3474 క్యూసెక్కుల వరద నీటిని బయటకు వదులుతుతున్నారు. దీంతో పెద్దవాగు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

కుక్కల దాడిలో 11మందికి గాయాలు

- భయాందోళనలో స్థానికులు

కాసిపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కాసి పేట, సోమగూడెం ప్రధాన రహదారి దుబ్బ గూడెం సమీపంలో శుక్రవారం ఉద యం వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో 11 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. కాసిపే టగనిలో రాత్రి షిఫ్ట్ ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న కార్మికులపై దాడి చేసి గాయపరిచాయి. అలాగే కాసిపేట మండల కేంద్రానికి చెందిన సిద్ధం తిరుపతి బెల్లంపల్లికి వెళ్లి ద్విచక్రవాహనం పై ఇంటికి వెల్తున్న క్రమంలో కుక్కలు వెంబడించి దాడి చేశాయని ఆయన ఆవే దన వ్యక్త చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు.

గాయాలపా లైన బాధితులు వివిధ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొందు తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కొందరు వాడపోచ మ్మలు, రహదారి మైసమ్మకు వాహనాదా రులు కోళ్లు, మేకలతో మొక్కులు చెల్లించు కున్నారు. వాటి వ్యర్థాలను విచ్చల విడిగా పడేయడంతో కుక్కల గుంపులు ఎక్కువయ్యాయి. దీంతో వీధి కుక్కలు కాసిపేట నుంచి సోమగూడెం వైపు వెళ్లే ద్విచక్రవా హనదారులను వెంబడించి దాడులకు తెగబడడంతో స్థానిక వాహనదా రులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్న పిల్లలు బడికి వెళ్లాలన్న వాహనదా రులు విధులకు వెళ్లాలన్న భయపడుతు న్నారు. కుక్కలబారి నుంచి ప్రజలను కాపా డాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల వాహనం బోల్తా...

- పలువురు విద్యార్థులకు గాయాలు

జైపూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మంచి ర్యాల జిల్లా జైపూర్ మండలంలోని నర్వ గ్రామంలో శుక్రవారం విద్యార్థులను తీసుకె ళ్తున్న టాటా ఏస్ వాహనం బోల్తా పడడంతో పలువురు విద్యార్థులకు స్వల్పగాయాల య్యా యి. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం నర్వ, రసూల్‌పల్లె గ్రామాలనుంచి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6కాలనీలో గల ఓ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్లేందుకు పిల్ల ల తల్లిదండ్రులు టాటా ఏస్ వాహనాన్ని మా ట్లాడుకున్నారు. శుక్రవారం ఉదయం నర్వ గ్రామం నుంచి 20మంది విద్యార్థులను ఎక్కిం చుకుని బయలుదేరింది. గ్రామశివారులోకి రాగా నే వాహనం అదుపు తప్పిబోల్తా పడింది. అందులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాల య్యాయి. వెంటనే స్థానికులు వచ్చి విద్యార్థుల ను మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తర లించి చికిత్స అందించారు. డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం వల్లే బోలా పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు డ్రైవర్ దూట రాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


నర్వ గ్రామ శివారులో బోల్తా పడిన టాటా ఏస్ వాహనం

ప్రాణహితకు తగ్గుతున్న వరద

బెజ్జూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మహా రాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తు న్న వర్షాలకు అక్కడి ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసిన కారణంగా ప్రాణహిత నదికి భారీగా వరద పోటెత్తింది. శుక్రవారం ఉదయం నుంచి క్రమంగా వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. రెండు రోజులుగా బ్యాక్ వాటర్ భారీగా పెరగడంతో పంటచేనులన్ని వరదనీటిలో మునిగి పోవడం తో ఆందోళన చెందారు.. ఇప్పటికే వర్షం లేక వాగులఉధృతి తగ్గడంతో రవాణావ్యవస్థ మెరు గు పడి రాక పోకలు మొదలయ్యాయి. రాత్రి వరకు వరద ఉధృతి పూర్తితా తగ్గుముఖంపట్టే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.


బెజ్జూరులో తగ్గు ముఖం పట్టిన ప్రాణహిత వరద

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల సరిహ ద్దులో ప్రవహిస్తున్న పెన్‌గంగా నది వరద ఉధృతి శుక్రవారం తగ్గుముఖం పట్టింది. వరదతగ్గుముఖం పట్టడంతో రాకపోకలు పునః ప్రారంభమయ్యాయి.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

- టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్

ఆసిఫాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని విద్యుత్ వినియోగ దారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని టీజీఎన్ పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్-1 అశోక్‌తో కలిసి విద్యుత్ శాఖ డీఈఈలు, ఏడీఈ లు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లా డుతూ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్‌లకు ప్రత్యామ్నాయ లైన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్లను తగ్గించడానికి మెయింటెనెన్స్ చేపట్టాలని సూచించారు. అన్ని లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పరిశీలించి ప్రమాదకర లోకేషన్‌లను గుర్తించి సరి చేసే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగులు పని చేసే సమయంలో అన్ని రకాల భద్రత పరికరాలు ఉపయోగిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.



మాట్లాడుతున్న టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్

ఉత్తమ సేవలతో ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు

దండేపల్లి జూలై 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రజలు, రైతులకు ఉత్తమ సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మంచి గుర్తింపు లభిస్తుందని నెల్కివెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాసన గోట్లు లింగన్న, వైస్ చైర్మన్ అక్కల రవిందర్‌లు అన్నారు. నెల్కివెంకటాపూర్ పిఏసిఎస్ కార్యదర్శి సింగతి కిషన్ ఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం దండేపల్లి పిఏసిఎస్ కార్యాలయంలో పాలకవర్గ మండలి సభ్యులు పూలమాల శాలువతో మెమెంటోతో ఘనంగా సత్కారించారు. మాట్లా డుతూ రైతులు ప్రజలకు సేవచేసే అదృష్టం అందరికి రాదన్నారు. అదృష్టం ప్రభుత్వ ఉద్యోగులకు రావడం గొప్ప విషయం అన్నారు. నిబద్ధతతో పనిచేసి అధికారులు, రైతుల మన్ననలు పొందడం తృప్తి కలిగుస్తుందన్నారు. ఆయన 37సంవత్సరాలతో పాటు ఉద్యోగ బాధ్య తలు నిర్వర్తించి రైతుల మన్ననలు పొందాడన్నారు. కార్యక్రమంలో పాలకవర్గం డైరెక్టర్లు పత్తిపాక సంతోష్, అక్కలసతీష్, గొంటి మహేం దర్, కంది రవి, సత్తన్న, సిబ్బంది వెంకటేష్, రవి, సాయి ఉన్నారు.

పంటల పరిశీలన

పెంచికలపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండ లంలోని కమ్మర్‌గాం, మురళీగూడ, జిల్లెడ గ్రామా ల్లో ప్రాణహిత వరద ఉధృతికి నీట మునిగిన పంటలను శుక్రవారం ఎంపీడీవో ఆల్బర్ట్ పరిశీ లించారు. నష్ట పోయిన రైతుల పంట పొలాలను సందర్శించి రైతులో మాట్లాడారు. ప్రజలతో మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఎవరు కూడా ప్రవాహక సమీప ప్రాంతా లకు వెళ్లకూడదని, చేప వేటక ఇతర ఏ విధమైన పనులు కూడా నది తీరం, వాగు ఉన్న ప్రాంతాల వద్ద వెళ్లకూడదన్నారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో వ్యవసా య శాఖ అధికారులు పర్యవేక్షించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్, గణే ష్, ప్రశాంత్, రాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


పెంచికలపేటలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

దహెగాం, (ఆంధ్రజ్యోతి): ప్రాణహిత బ్యాక్ వాటర్, పెద్దవాగు వరదఉధృతిలో ముంపుకు గురైన పంటల ను ఎంపీడీఓఆల్బర్ట్ శుక్రవారం పరిశీలించారు. దిగిడ, రాంపూర్, యొట్లగూడ గ్రామల్లో తిరిగి పంటలను పరిశీలంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఎవరు కూడా ప్రవాహక సమీప ప్రాంతాలకు వెళ్లకూడదని, చేప వేటక ఇతర ఏ విధమైన పనులు కూడా నది తీరం, వాగు ఉన్న ప్రాంతాల వద్ద వెళ్లకూ డదన్నారు. ఆయన వెంట కార్యదర్శులు విజయ్, ప్రశాంత్ ఉన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

చింతలమానేపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేతిని-దిందా గ్రామాల మధ్య ఉన్న దిం దా వాగులో గురువారం గల్లంతైన యువకుడు సేడ్మక సుమన్(18) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఎస్సై నరేష్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెస్క్యూటీం, గజ ఈతగాళ్ల సహాయంతో గురువారం సాయంత్రం నుంచి మృతదేహం కోసం వాగులో గాలించినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం మధ్యాహ్నం కిలో మీటర్ దూరంలో ఓ చెట్టుకు తట్టుకుని ఆగింది. దీంతో గజ ఈతగాళ్లు, రెస్క్యూ టీం సభ్యులు మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో ఈ వాగులో దిందా గ్రామానికి చెందిన పీజీ విద్యార్థి రామకృష్ణ మృతి చెందగా ప్రస్తుతం ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థి మృతి చెందడం విషాదం నింపింది. ప్రధానంగా దిందా- కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగుపై లో లెవల్ వంతెన ఉన్నప్పటికీ హైలెవల్ వంతెన నిర్మించక పోవడం, అధికారులు సైతం హెచ్చరించక పోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా హైలెవల్ వంతెన నిర్మించాలని కోరుతున్నారు.


సేడ్మకి సుమన్(ఫైల్)

ఐటీశాఖ స్థలం కబ్జా

చదును చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



స్థలాన్ని చదును చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

మంచిర్యాల, జూలై11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం, అధికారుల క్వార్టర్ల కోసం కేటాయించిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేశారు. శుక్రవారం గుట్టుచప్పుడు కాకుండా స్థలాన్ని ట్రాక్టర్లతో చదును చేసి ఆక్రమించే ప్రయత్నం చేశారు. ఐటీ శాఖ అధికారుల కోరిక మేరకు 18ఆగస్టు 2023 అప్పటి ఆర్డీవో వడాల రాములు నస్పూర్ శివారులోని ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 42లోని కలెక్టరేట్ సమీపంలో గల 30 గుంటలను కేటాయిస్తూ ప్రొసిడింగ్ జారీ చేశారు. అప్పటి నుంచి స్థలం ఐటీశాఖ అధీనంలో ఉంది. అందులో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో దృష్టి సారించిన అక్రమార్కులు అదును చూసుకొని స్థలాన్ని చదును చేయడమేకాకుండా అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేశారు. ఈ విషయమై ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ సూపరిటెండెంట్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా స్థలంలో తాము ఎలాంటి కార్యాకలాపాలు చేపట్టలేదని, ఇతరులు ఎవరో కబ్జా చేసే ప్రయత్నం జరిగి ఉంటుందని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పీఆర్టీయూ టీఎస్‌తోనే సమస్యలు పరిష్కారం

దండేపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించడం కేవలం పీఆర్టీయు టిఎస్‌తోనే సాధ్యమని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చ మోహన్ రావు. జిల్లా గౌరవ అధ్యక్షుడు కోండు జనార్ధన్‌లు అన్నారు. పీఆర్టీయూ టీఎస్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గూడెం, వెల్గనూర్, ద్వారక, గుడిరేవు ప్రభుత్వ ఉన్నత, ప్రాధమిక పాఠశాలోని సభ్యత్వ పమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధించడంతోనే అర్హులైన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఎంఈవో, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ డీఈవో వంటి పోస్టులను పదోన్నతి ద్వారా పొందడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల 317 లోకల్ క్యాడర్ త్వరలోనే జరుగుతాయన్నారు. వారికి జీరో వన్ జీరో పద్ధతి కింద సాలరీస్ వచ్చే విధంగా రాష్ట్ర శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షకార్యదర్శు రావనవేని రవి, మల్యాల మల్లేష్, నాయకులు అప్పాల మనోహర్, విజయచందర్, కర్నె నరేందర్, రాజమౌళి, వెంకటమల్లు, నరసింహులు, ప్రసాద్, వెంకటస్వామి, బుచ్చయ్య, రాజన్న, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ గర్ల్స్ ఫుట్‌బాల్ చాంపియన్స్ విజేత నిజామాబాద్ జట్టు



గర్ల్స్ ఫుట్‌బాల్ విజేత నిజామాబాద్ జట్టు

రామకృష్ణాపూర్, జూలై11 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపూర్ స్టేడియంలో నిర్వహించిన ఫుల్‌బాల్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో నిజమాబాద్ టీం ఖమ్మంపై 3-0తేడాతో గెలిచి విజేతగా నిలిచింది. అంతకుముందు హోరాహోరీగా సాగిన సెమిఫైనల్‌లో నిజామాబాద్ టీం నల్గొండపైన 2-1 తేడాతో, ఖమ్మం టీం రంగారెడ్డి పైన 0-0 ట్రైబ్రేకర్ పెనాల్టీ షూటౌట్‌లో 2-1తేడాతో గెలిచి ఫైనల్‌కి దూసుకెళ్లాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌కి ముఖ్య అతిథులుగా సింగరేణి జీఎం దేవేందర్, డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ హనుమంతరెడ్డి, క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జి. రాజు, బండి సదానందం, సింగరేణి పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, రామకృ ష్ణాపూర్ ఎస్‌ఐ రాజశేఖర్ హాజరయ్యారు. వీరితో పాటు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు, మాజీ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, బొద్దుల ప్రేమ్‌సాగర్, పసరకొండ కృష్ణ, వెంకట్‌రెడ్డి, పల్లె దినేష్, ములుపోజు భాస్కర్, రవీందర్, రామ్‌సాయి, టౌన్ సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దు దాటిన పెద్దపులి

కాసిపేట, జూలై11 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా కాసిపేట మండల వాసులను హడలెత్తించిన పెద్దపులి ఎట్టకేలకు మంచిర్యాల జిల్లా సరిహద్దు దాటిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని వెంకటాపూర్ బీట్‌లో గత శనివారం ఆవుల మందపై దాడిచేసి లేగదూడను చంపిన విషయం తెలిసిందే. అటవీసమీప గ్రామాల ప్రజలు పెద్దపులి సంచరిస్తుందని తెలియడంతో భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం అటవీశాఖ అధికారులు పులి కదలికలపై నిఘా పెంచి గాలించినప్పటికీ దాని అచూకి లభించలేదు. కాబట్టి ఎగ్గండి ప్రాంతం నుంచి కొమురంభీం జిల్లా తిర్యాని అటవీరేంజ్‌లోకి వెళ్లిపోయి ఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైన పెద్దపల్లి మళ్లీ మన అడవిలోకి తిరిగివచ్చే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



నస్పూర్‌లో జాతీయ రహదారిపై పశువులు



నస్పూర్‌లో రోడ్లపై పశువులను వదిలి పెట్టవద్దని మైక్ ద్వారా ప్రచారం

రహదారులపై పశువులు..

ప్రమాదాలకు నెలవులు

నస్పూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రహదారులపై పశువులు రావడంతో ప్రమా దాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి-63పై శ్రీరాంపూర్ కాలనీ నుంచి తోళ్లవాగు వరకు వందల సంఖ్యలో అక్కడక్కడ పశువులు రోడ్డుపై ఉంటున్నాయి. ఊరు శ్రీరాంపూర్, సీసీసీ కార్నర్, తెలంగాణ తల్లి చౌరస్తా, అంబేద్కర్‌కాలనీ, నస్పూర్ గేట్, కలెక్టర్ చౌరస్తా ఏరియాల్లో రోడ్లపై పశువులు ఉంటున్నాయి. దీని కారణంగా ద్విచక్ర వాహనాల దారులతో పాటు ఇతర వాహనాల చోద కులు గమనించకపోవడం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాలు, పాదచారులు రోడ్డు పై వెళ్లుతున్న సమయంలో ఒక్కసారిగా పశువులు ఒకదాని వెనుక మరొకటి పరుగెడుతూ మరింత భయందోళలకు గురిచేస్తున్నాయి. మనుషులతో పాటు పశువులు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు ముందు జాగ్రత్తల చర్యలను చేపట్టారు. రాత్రివేళల్లో గమ నించని వాహదారులు వాటిని ఢీకొంటున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనదారుడితో పాటు పశువులు కూడా తీవ్ర గాయాలకు గురైన సంఘటనలున్నాయి. ఇలాంటి ప్రమాదాల నివారణతో పాటు ఎవరికీ నష్టం వాటిల్లకుండా అధికారులు పశువులను రోడ్ల పైకి రాకుండా చూడాలని యాజమానులకు సూచిస్తున్నారు.

● రోడ్లపైకి రాకుండా చూడాలని పోలీసుల ప్రచారం

● మైక్ ద్వారా వాడవాడలా ప్రచారం..

రోడ్లపైకి పశువులు రాకుండా వాటి యజమానులు వాటిని ఇళ్లవద్దనే ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పోలీస్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో ఆటోలోమైక్ ద్వారా ప్రచారం చేపట్టారు. పశువుల యజమానులు వారివారి పశువులను రోడ్లపైకి రాకుండా తక్షణ చర్యలను చేపట్టాలని విస్తృతప్రచారం చేస్తున్నారు. యజమానులు ఆవులు, గేదెలు రోడ్లపైకి రాకుండా ఇళ్ల వద్దనే పశువుల పాకల్లోనే ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిస్తున్నారు. యజమానులు స్పందించకపోతే వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. కొన్నిరోజుల సమయం తర్వాత రోడ్లపై ఉన్న పశువులను గోశాలలో వేస్తే గోశాల నిర్వహణ ఖర్చులు పశువుల యాజమానులు భరిం చాల్సి ఉంటుంది. పశువులను తిరిగి యాజమానుల కు రావాలంటే గోశాల నిర్వహణ ఫీజు చెల్లించి తెచ్చుకోవాల్సింటుంది. దీనికోసం తొందరగానే గోశాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయానికి వచ్చారు.

పశువులు రోడ్లపైకి రాకుండా చూడాలి

- ఉపేందర్ రావు-ఎస్సై నస్పూర్



రోడ్లపైకి ఆవులు, గేదెలు రాకుండా సంబందిత వాటి యాజమానులు చర్యలను చేప ట్టాలి. ఇళ్లవద్దనే పశువుల పాకలు, వాటి కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే ఉంచాలి. యజ మానులు తగినజాగ్రత్తలు చేపడితే మనుషు లకు, పశువులకుగాని ఎలాంటి నష్టం ఉండదు. ఆదిశగా పశువుల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి. నిర్లక్ష్యంచేస్తే పశువులను గోశాలకు తరలించాల్సి ఉంటుంది. మనుషుల రక్షణతో పాటు పశుసంపదను కూడా కాపాడు కోవాల్సినవరం ఉంది. యాజమానులు వాటిని సురక్షి తంగా ఇంటి వద్దనే ఏర్పాటు చేసుకున్న ప్రదే శాల్లో పెంచుకోవాలి.

సంక్షిప్త సమాచారం

కోటపల్లి : మండలంలోని పుల్లగామ గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి అనే వ్యక్తి అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి వివేక్‌వెంకటస్వామి రూ. 3.50 లక్షల విలువైన ఎల్‌వోసీ అందించినట్లు ఆల్గామ, జనగామ మాజీ సర్పంచులు సంతోష్, గట్టు లక్ష్మణ్‌గౌడ్‌లు పేర్కొన్నారు. తిరుపతి అనారోగ్య పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి వైద్య చికిత్సల నిమిత్తం మంత్రి ఎల్‌వోసీ అందించారన్నారు.

●మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా మహిళ శక్తి సంబరాలను పురస్కరించుకుని కళాకారులు కళాజాత ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. సాంస్కృతిక సారధి మురళీ కళాజాత బృందం సభ్యులు మహిళ సంఘాల సాధికార, ప్రభుత్వ పథకాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్, సీసీలు సుధాకర్ పాల్గొన్నారు.

భీమారం : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు టీచర్స్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా రూ. 20 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేశారు. ప్యూరిఫైయర్‌ను శుక్రవారం ఎంఈవో గోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు సాదా లక్ష్మీలు ప్రాంరభించారు.

●సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా భీమారం మండల కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

లక్షెట్టిపేట: పట్టణానికి చెందిన కందుల ఖుషింద్ర వర్మ ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 59వ ర్యాంకు సాధించినందుకు హైదరాబాద్ శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, గుడ్‌షెఫర్డ్ పాఠశాల యాజమన్యం శుక్రవారం సన్మానించారు.

డిప్యూటీ సీఎం పర్యటనకు ఏర్పాట్లు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 13న రాష్ట్ర ఉప ముఖ్యంత్రి మల్లు భట్టివిక్రమార్క, అబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ 13న మంత్రులు లక్షెట్టిపేట మండల కేంద్రంలో అధికారులతో సమావేశం నిర్వహిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లిలో శంకుస్థాపనలు, బహిరంగ సమావేశాల్లో పాల్గొంటారన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలను తప్పులు లేకుండా సవరించాలి

కాసిపేట, జూలై11 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సవరించాలని బెల్లంపల్లి ఆర్డీవో, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ హరిక్రిష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన బీఎల్‌వోల శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి మార్పులు, చేర్పులు తీసుకోవాలన్నారు. జాబితాను సక్రమంగా చేపట్టి సవరణలు చేయాలని సూచించారు. అనంతరం బీఎల్‌ఓలకు సామార్థ్యాలపై ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ భోజన్న, మాస్టర్ ట్రైనర్‌లు రమేశ్‌రా థోడ్, సాంబమూర్తి, రాము, బూత్‌లేవల్ సూపర్‌వై జర్ వజ్రపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అడె కమల, ఆర్‌ఐ రాజలింగు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం

తాండూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : తాండూర్‌లోని కూరగాయల మార్కెట్ వద్ద శుక్రవారం రూ. 3 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్‌రెడ్డి, ఎంపీవో అనిల్‌కుమార్, ఏఈ సాయిలత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఏపీవో నందకుమార్, ఈసీ రమేష్, టీఏ తరుణ్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

మంచిర్యాలక్రైం, జూలై11 (ఆంధ్రజ్యోతి): అసాంఘీక కార్యాకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు అన్నారు. గురువారం రాత్రి పలు లాడ్జీల్లో తనిఖీలు చేయగా అసాంఘీక కార్యాకలా పాలకు పాల్పడిన పలువురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రంది లేని కంది..

(5వ పేజీ తరువాయి)

తోడ్పాటునందిస్తాయి. ఇంతే కాకుండా కంది వేర్లు నేలలోనికి చొచ్చుకొనిపోయి తేమను గ్రహించి బెట్టను తట్టుకుంటాయి. ఆ వేర్లు ఎండి క్షీణించినప్పుడు నేలలో ఖాళీలు ఏర్పడి నేల గుల్లగా మారుతుంది. వర్షపునీరు నేలలోనికి ఇంకిపోయేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో పసుపు, అల్లం సాగు చేసే రైతులు సాగుకు ముందు కంది పంట వేస్తారు. ఇలా చేయడం వల్ల మంచి దిగుబడులు సాధిస్తున్నారు.

-వనరుల సద్వినియోగం

నేల, నీరు, సూర్యరశ్మి లాంటి సహజవనరులను కంది పంట సంపూర్ణంగా ఉపయోగించుకుంటుంది. వేరుశనగ, సోయాచిక్కుడు, పెసర, మినుము లాంటి పంటల్లో కందిని 7:1 అంతర పంటగా వేసినప్పుడు ప్రధాన పంట విత్తిన రెండు లేదా మూడు నెలల్లో ముగుస్తుంది. అంత వరకు నెమ్మదిగా పెరిగే కంది ఆ తర్వాతా నిలువు, అడ్డంగా బాగా విస్తరించి వనరులను బాగా ఉపయోగించుకొని మంచి దిగుబడులు వస్తాయి. సారవంతమైన నేలలో కంది అయిదారు అడుగుల ఎత్తు పెరిగి చుట్టూ విస్తరించి భూమిని కప్పి వేస్తుంది. ఆహారంలో మాంసకృత్తుల లోపాన్ని సంవరించేందుకు కంది ఉపయో గపడుతుంది. ఇంతే కాకుండా కంది పొట్టు, కంది కట్టెను పొడి చేసి పశువులకు దాణాగా వేసుకుంటే మేత ఖర్చు తగ్గడంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుంది.

ప్రకృతి ఒడిలో కొలువైన దుర్గమ్మ

●రేపు దుర్గాదేవి జాతర..

●తరలిరానున్న భక్తజనం

హాజీపూర్, జూలై11 (ఆంధ్రజ్యోతి): దట్టమైన అడవి ప్రాంతం చుట్టు కొండలు, కొండల నడుమ దారి, పక్షుల రాగాలు, జంతువుల అరుపులు, కోతుల సందడులు. క్వారీలో నీటి కొలనులు. అలాంటి సుందర ఆహ్లాదప్రదేశంలో కొలువైంది. దుర్గమాత. ఆమె భక్తులపాలిట కొంగుబంగారం. 54 ఏళ్ల క్రితం వెలిసిన క్వారీలోని దుర్గామాత. ప్రతి ఆషాడమాసంలో ప్రత్యేక జాతర జరుపుతోంది ఎంసీసీ యాజమాన్యం, గడ్‌పూర్ గ్రామ పంచాయతీ. ఈ నెల 13న దుర్గదేవి జాతర సందర్భంగా ప్రత్యేక కథనం.

హాజీపూర్ మండలం పరిధిలోని గడ్‌పూర్ గ్రామ పంచాయతీలో ఒకప్పుడు ఏసీసీ క్వారీగా పిలువబడిన సిమెంట్ సంస్థ ఇప్పుడు ఎంసీసీగా రూపాంతరం చెందింది. ఆ క్వారీలో దుర్గామాత కొలువైంది. ఆలయా నికి నిత్యం భక్తుల తాకిడి ఉంటుంది. గుట్ట కింద ఉన్న మంచిర్యాల పట్టణం నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి, జిల్లాల నుంచి భక్తులు దుర్గదేవి ఆలయానికి వస్తుంటారు. ఇక్కడి ఎంసీసీ యాజమాన్యం, గడ్‌పూర్ గ్రామ పంచాయతీ భక్తుల అవసరా లను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు పారిశుధ్య, నీటి వసతి కల్పిస్తుంది. ము ఖ్యంగా ఆదివారాల్లో పిల్లలతో క్వారీకి వెళ్లి అక్కడే వంటవార్పులు చేసుకొని అక్కడే గడుపుతారు. పక్కనే ఎంసీసీ యాజమాన్యం సిమెంట్ రాయి కోసం తీసిన లోతైన గుంతల్లో క్వారీ ఏర్పడి సుమారు కిలోమీటర్ల పొడవులో నీరు ఎల్లప్పుడు అలలాడుతూ భక్తులను ఆహ్లాదానికి గురి చేస్తుంది. ఆ నీటి కొలనుచుట్టు కంపెనీ యాజమాన్యం పార్కులు నిర్మించింది.

జాతరకు విస్తృత ఏర్పాట్లు...

ఈ నెల 13న ఆదివారం జరుగబోయే క్వారీ దుర్గదేవి జాతరకు ఎంసీసీ యాజమాన్యం, గడ్‌పూర్ పంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే వాహనాల పర్కింగ్, దుకాణ ఏర్పాటుకు కార్యచరణ పూర్తి చేశారు. కరపత్రాలు, గోడ ప్రతులతో ప్రచారం చేస్తున్నారు. జాతర సందర్భంగా మంచిర్యాల డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఏసీపీ ప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణకు విస్త ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక జిల్లా పౌరసం బంధాలశాఖ ఆధ్వర్యంలో సంస్కృతిక కళాకారుల బృందంతో కళాజాత ప్రదన్శనలక ఏర్పాట్లు చేస్తున్నారు.



దుర్గమ్మ ఆలయ ముఖ ద్వారా

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

వేమనపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగారం నుంచి మంగెనపల్లి వరకు ఐదు కిలోమీటర్ల అధ్వానంగా ఉన్న మట్టిరోడ్డుకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ మట్టిరోడ్డు అధ్వానంగా తయారైంది. అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో ఈ ఐదు కిలోమీటర్ల మేర రోడ్డును నిర్మించలేదు. దీంతో వర్షాలకు మట్టి రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు స్థానిక మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ అలీలు ట్రాక్టర్ల ద్వారా మొరంతో గుంతలు పూడ్చి మరమ్మతులు చేయించారు. యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాజన్న, మాజీ సర్పంచులు గాలి మధు, తోకల రాంచందర్, భగవంత్ పాల్గొన్నారు.



రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నివాళులు అర్పిస్తున్న అధికారులు

బుద్ధుడు, అంబేద్కర్ త్యాగధనులు

మంచిర్యాలకలెక్టరేట్, జూలై 11 (ఆంధ్ర జ్యోతి): గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహేబ్ అంబేద్కర్ త్యాగధనులు, ప్రతి ఒక్కరికి మార్గదర్శకులని ఎస్సీ కార్పొరేషన్ డీడీ దుర్గప్రసాద్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పురుషోత్తం నాయక్‌లు అ న్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా దళిత, బహుజ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుద్ధుడితో నా ప్రయాణం అంబేద్కర్ బౌద్ధ దమ్మ పునర్జీవన నేపథ్యంలో తెలుగునాటకాన్ని ప్రదర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మందమర్రిటౌన్, జూలై11 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని రామన్‌కాలనీకి చెందిన దుర్గం మంజుల మృతి చెందగా శుక్రవారం బీజేపీ దాని అనుబంధ సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సహాయంతో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరేశ్, బీవీ దీక్షితులు, సత్యంబాబు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వీటిని విడుదల చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకేసారి విడుదల చేస్తామని ప్రకటించి ఇప్పటి వరకు చేయలేదన్నారు.

ప్రాణహిత బ్యాక్ వాటర్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

వేమనపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో బ్యాక్ వాటర్‌తో మండలంలోని రాచర్లకు వెళ్లే మార్గం, సుంపుటంకు వెళ్లే మార్గంలోని రోడ్లపైకి నీరు చేరింది. ఈ రూట్‌లను శుక్రవారం సాయంత్రం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, ఎస్‌ఐ శ్యామ్‌పటేల్‌లు పరిశీలించారు. బారీకేడ్లతో రోడ్లను మూసివేయించారు. వరద ప్రవాహం అధికంగా ఉన్నందున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఈ రూట్‌లలో వెళ్లవద్దని సూచించారు.

వరద ప్రవాహం తగ్గితే ప్రయాణికులను అనుమతిస్తామని తెలిపారు. పోలీసులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంక్షేమానికి కృషి చేయాలి

బెల్లంపల్లి, జూలై11 (ఆంధ్రజ్యోతి): రజక వృత్తిదారులు ఆర్థికంగా బలోపేతం చెందేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాపీ సంఘం భవనంలో రజక వృత్తిదారుల సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో రజక వృత్తిపై లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని సంక్షమం పరంగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కులవృత్తి చేసుకోవడానికి ఆధునిక దోబీఘాట్లు లేకపోవడం రజక వృత్తిదారులు వృత్తి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం మోడ్రన్ దోబీఘాట్లను నిర్మించాలని రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న రజకులందరికి రుణాలు అందించాలన్నారు.

అనంతరం బెల్లంపల్లి రజక వృత్తి దారుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడి గా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా రవి, ఉపా ధ్యక్షులుగా శివసాగర్, కోశాధికారిగా లావణ్య తో పాటు 8మంది కమిటీ సభ్యులు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉ పాధ్యక్షులు హన్మంతు, రాష్ట్ర కమిటీ సభ్యులు చందు, నాయకులు శ్రీనివాస్, లింగమూర్తిలు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్‌లేని బస్సులను సీజ్ చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సులను, విద్యార్థులను తీసుకు వెళ్లే టాటా ఏస్ వాహనాలను సీజ్ చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ కాంత్ మాట్లాడుతూ ఎటువంటి రక్షణ లేకుండా ప్రైవేటు విద్యాసంస్థల యాజ మానులు ఇష్టం వచ్చినట్లు టాటా ఏస్ వాహనాలు పెట్టి పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించ తీసుకురావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. శుక్రవారం టాటా ఏస్ వాహనం బోల్తా పడి విద్యార్థులు గాయపడ్డారన్నారు. వెంటనే ఫిట్ నెస్ లేని బస్సులను, టాటా ఏస్ వాహనాలను, లైసెన్స్ డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, సికిందర్ పాల్గొన్నారు.

ప్రజల రక్షణ కోసం ముందస్తు చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను రక్షించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం సమీకృత కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వరదలు, విప త్తులు సంభవించినప్పుడు ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 08736-250501లో సంప్రదించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అందుబాటులో ఉంటా రని పేర్కొన్నారు.



కంది సాగును ప్రోత్సహించేందుకు ఉచితంగా విత్తనాలు

సురేఖ, ఏడీఏ, భీమిని



జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ చేస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం విత్తనాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి రైతుల్లో అవగాహన పెం పొందిస్తున్నాం. వర్షాధారంగా సాగుచేసే పత్తి, సోయాచిక్కుడు, జొన్న, మక్క, వేరుశనగ లాంటి పైర్లలో కందిని అంతర పంటగా వేయడం మంచిది. ప్రధాన పంట దెబ్బతిన్న కందితో నష్టాలను పూడ్చు కోవచ్చు. కంది సాగుతో రైతుకు లాభం కలగడంతో పాటు భూమికి బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి.

రంది లేని కంది

- అంతరపంటగా వేస్తే అదనపు ఆదాయం
- మిశ్రమ సాగుతో బహుళ ప్రయోజనాలు
- విత్తనాలు అందజేసి ప్రభుత్వం ప్రోత్సాహం

నెన్నెల, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఏక పంట విధానాన్ని నమ్ముకున్న రైతులు కనీస దిగుబడులు సాధించలేక అప్పుల పాలవుతున్నారు. ఒకే పంట సాగు చేసి ప్రకృతి వైపరిత్యాలతో ఆ పంట దెబ్బతింటే తీవ్రంగా నష్టపోతున్నారు. మిశ్రమ పంటలు సాగు చేస్తే వ్యవసాయంలో ఆశాజనక ఫలితాలు సాధించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అంతర పంటలతో రైతులు నికర ఆదాయం పొందవచ్చని అంటున్నారు. వర్షాధారంగా పండించే పత్తి, సోయా, జొన్న, మక్క, వేరుశనగ పంటల్లో కందిని అంతర పంటగా వేసుకుంటే లాభాలు గడించవచ్చు. ఏక కాలంలో రెండు పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే వీలుంటుంది. మిశ్రమ పంటల విదానం వల్లా ఒక పంటకు నష్టం వాటిల్లినా రెండో పంటతో కనీస దిగుబడులను దక్కించుకోవచ్చు. కాలం కలిసివచ్చి రెండు పంటల్లో నాన్యమైన దిగుబడులు సొంతమైతే మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుంది. పప్పుదినుసుల సాగుతో సహజ సస్యరక్షణ జరిగి భూసారం పెరుగుతుంది. కలుపు సమస్య తీరుతుంది. కాబట్టి ఈ వానాకాలం సీజన్‌లో ప్రధాన పంటతో పాటు బహుళప్రయోజనకారిగా నిలిచే కందిని అంతర పంటగా వేసుకోవాలని సూచిస్తున్నారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద రైతులకు కంది విత్తనాలను ఉచితంగా అందజేసి కంది సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం జిల్లాలో విత్తన ప్యాకెట్ల పంపిణీ కొనసాగుతోంది.

ధీమా పంటగా...

వర్షాధారంగా పత్తి, సోయాచిక్కుడు, జొన్న, మక్క పంటలు వేసినప్పుడు ఒక్కోసారి కీలక దశలో వర్షాలు మొఖం చాటేస్తాయి. అలాంటప్పుడు పంట బెట్ట పరిస్థితికి గురై కనీస దిగుబడి రాక రైతులు నష్టపోతారు. ఇలాంటి పరిస్థితుల్లో అంతరపంటగా కందిని 4:1 నిష్పత్తిలో సాగుచేస్తే కంది ఎక్కువ దిగుబడి నిస్తుంది. ప్రధాన పంట దెబ్బతిన్నప్పటికి కందులు రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి రావడంతో రైతులు ధీమాగా ఉండవచ్చు. కంది పంటను పెసర మినుములో 1:4 నిష్పత్తిలో మక్క, జొన్నలో 1:2 లేదా 1:4, పత్తిలో 1:4 లేదా 1:6 వేరుశనగలో 1:7, సోయాచిక్కుడులో 1:7 నిష్పత్తిలో విత్తుకోవచ్చు. సోయాచిక్కుడు, వేరుశనగలో కందిని అంతర పంటగా 7:1 నిష్పత్తిలో వేస్తే ఉత్పాదకత, రాబడులతో పాటు నేల సారం పెరుగుతుంది. మక్క, కంది, చిక్కుడు పంటలను 2:1:1 నిష్పత్తిలో సాగు చేస్తే అధిక ఆదాయం వస్తుంది. కంది అన్ని మెట్టపంటల్లో ఉత్పాదకత, నికర ఆదాయాన్ని పెంచతుంది. ఇంతే కాకుండా నేలలో సారాన్ని పెంచడానికి దోహద పడుతుంది.

భూభౌతిక స్థితిలో మార్పు...

కంది మొక్క వేర్లు ఆమ్లాన్ని విడుదల చేస్తాయి. ఆ ఆమ్లం నేలలోని భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులోకి తెస్తుంది. దీంతో నాన్యమైన అధిక దిగుబడులు వస్తాయి. కంది పంట భూసారాన్ని పెంచి నేలను గుల్ల చేస్తుంది. ఒక ఎకరం భూమిలో కందిని సాగు చేస్తే సుమారుగా నాలుగు టన్నుల ఆకు భూమిలోకి చేరుతుంది. పప్పుధాన్యం పంటలతో రైజోబి యం సహ జీవనం చేయడం వల్ల వేర్లపై చిన్నపాటి బుడిపెలు ఏర్పడి గాలిలోని నత్రజనిని వేర్ల ద్వారా స్థిరీకరిస్తుంది. ఇతర పంటలు భూసారాన్ని పీల్చివేస్తే పప్పు జాతి పంటలు నేలకు బలనిచ్చి సుస్థిర వ్యవసాయినికి.. మిగతా 7లో

డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



మంత్రుల సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, డీసీపీ, ఏసీపీ అధికారులు

దండేపల్లి జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. దండేపల్లి మండలం రెబ్బనపల్లిలో నిర్వహించనున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్‌తో పాటు వివిధ శాకల అధికారులతో కలిసి బహిరంగ సభస్థలిని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. 13న ఆదివారం మధ్యాహ్నం 12గంట లకు లక్సెట్టిపేటలో అధికారులతో సమావేశం కానున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో భోజనం చేస్తారన్నారు. మధ్యాహ్నం దండేపల్లి మండలంలోని అందులపేటశివారులో ఇందిరా మహిళ శక్తి సోలార్ ప్రాజెక్టుకు శంకు స్థాపన చేసిన అనంతరం రెబ్బనపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి ఉప ముఖ్యమంత్రి పర్యాటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రోహిత్ దేశపాండే, రఫతుల్లా, శ్రీనివాస్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించే కుట్రలు

ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి



సమావేశంలో మాట్లాడుతున్న తుడుం దెబ్బ నాయకులు

నస్పూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : తరతరాల నుంచి అడవులను నమ్ముకుని అక్కడే జీవనం సాగిస్తున్న ఆదివాసీల గ్రామాలను ఖాళీ చేయించే కుట్రలు పన్నుతున్నారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అడవులతో ముడిపడి జీవనం సాగిస్తున్న ఆదివాసీలను జీవో 49 ద్వారా 339 పల్లెలను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందన్నారు. అధికారుల వైఖరికి నిరసనగా ఈ నెల 14న ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లోని తహసీల్దార్, అటవీ శాఖల కార్యాలయాల ఎదుట ధర్నా చేయాలన్నారు. దండేపల్లి, జన్నారం, తపాల్‌పూర్ లల్లో ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఈనెల 21న బందు పాటిం చాలని, 28న కోమురం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేస్తా మన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర కార్యదర్శి సోయం జంగు, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్య దర్శి కనక రాజు, కొలాం సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం మహేష్, తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు వల్క చిలకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలి

భీమారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమశాఖ బాలుర వసతిగృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల డార్మెంటరీలను, స్టడీహాల్, వంటగది, స్టోర్‌రూమ్, బాత్రూమ్‌లను పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో భోజనం తయారు చేయాలని, వంట శాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట వసతిగృహం సంక్షేమాధికారి మల్లేష్ ఉన్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు

బెల్లంపల్లి,జూలై11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కాయకల్ప అవార్డును బెల్లంపల్లివంద పడకల ఏరియా ఆసుపత్రి దక్కించుకుంది. అవార్డుతో పాటు 15లక్షల నగదు ప్రోత్సహం అందిస్తారు. ఈ ప్రోత్సహక నగదుతో వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలు సమకూర్చుకునే వెసులుబాటు ఉంటుంది. ప్రతి ఏటా కేంద్రం ఉత్తమ ఆసుపత్రులకు కాయకల్ప అవార్డులను అందజేస్తుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి గత నెల క్రితం కేంద్ర ప్రత్యేక బృందాలు బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించాయి. పారిశుధ్య నిర్వహణ, వసతి, శస్త్ర చికిత్స వార్డులను క్షుణ్ణంగా పరిశీలించాయి. కేంద్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆసుపత్రిని అత్యుత్తమంగా నిలుపడంతో కాయకల్ప అవార్డు సొంతం చేసుకుంది. ఆసుపత్రికి అవార్డు రావడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి కుమార్ ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నారుమడ్ల సందర్శన

జన్నారం,జూలై11(ఆంధ్రజ్యోతి): జన్నారం మండలంలోని 21 గ్రామాల్లో వరి, పెసర, విత్తన బ్యాగులను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయకళాశాల, వ్యవసాయశాఖ ద్వారా అందించడంతోరైతులు విత్తారు. వాటినారుమడులు ఏ స్థాయిలో ఉన్నాయని వాటిని శుక్రవారం పొన్కల్‌లోని నారుమడులను మండల వ్యవసాయాధికారి సంగీత ఆధ్వర్యంలో సందర్శించారు. మండలంలోని 21 గ్రామాల్లో విత్తనబ్యాగులు అందజేశామన్నారు. విత్తన బ్యాగులు ద్వారా అనుకూల స్థాయిలో నారుమడులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన అధికారి పి. సంధ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

ఐదు తరగతులు.. ఏకోపాధ్యాయుడు

నెల్కివెంకటాపూర్ పాఠశాలలో 36 మంది విద్యార్థులు



నెల్కివెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలో ఒకే తరగతి గదిలో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

దండేపల్లి జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్కివెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి వరకు ఉన్నది. 36 మంది విద్యార్థులు చదువుకున్నంటున్నారు. అందులో కేవలం ఇరుకైన మూడు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. ఈసమస్యలను పక్కనే పెడితే వీరికి పాఠాలు చెప్పేది మాత్రం ఒకే ఒక్కడు. ఇన్ని సమస్యల మధ్య ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయుడు కాలం వెలదీస్తున్నాడు.

ఐదుగురి నుంచి 36 మంది వరకు

గత యేడాది ఈ పాఠశాలలో కేవలం 5 మంది విద్యార్థులు మాత్రమే ఉండే వారు. ఆసమయంలో బడి మూలబడే దిశగా ఉండేది. ఉపాధ్యాయుడు ఆజ్మీర శివనాయక్ కృషితో గ్రామంలో బాడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించడంతో పాఠశాలలో నేడు 36 మంది వరకు చేరారు. కానీ ఉపాధ్యాయులు తక్కువ ఉండటం, తరగతి గదులు ఇరుకుగా ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు సరైన విద్యాబోధన అందించాలని కోరుతున్నారు.

జలశక్తి అభియాన్ పనులను పరిశీలించిన కేంద్రం బృందం

వేమనపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి మండలంలోని గ్రామాల్లో శుక్రవారం జలశక్తి అభియాన్ పనులను కేంద్ర జలశక్తి భూగర్భ జలశాస్త్రవేత్త కొల్లి రాంబాబు పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో జరిగిన నీటి సంరక్షణపనులు, ఇంకుడుగుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, ఫారంపండ్, ఊటకుంట పనులను సందర్శించారు. నీటిసంరణ పనులపట్ల సంతృప్తివ్యక్తం చేశారు. మండలంలోని గ్రామాల్లో నీటి సంరక్షణ పనులను చేసి భూగర్భ జలవనరులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఏ నోడల్ ఆఫీసర్ సదానందం, సురేష్‌ప్లాంటేషన్ మేనేజర్‌శ్రీనివాస్, ఉపాధి హామీటెక్నికల్ సభ్యుడు సత్యనారాయణ, మధు, డీఆర్‌పీ రాజ్‌కుమార్, ఏపీవో మధుకర్, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన



అధికారులు, రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

కోటపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తున్నం దున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అనుక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాణహిత వరద పరివాహక ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు. మండలంలోని సిర్సా, వెంచపల్లి గ్రామాల సరిహద్దుల్లో నీట ముని గిన పంటలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వరద వల్ల ఎన్ని ఎకరాల్లో నష్టం జరిగిందనే దానిపై వివరాలు తెలుసుకున్నారు. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే ఏ గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలకు నీరు చేరు తుందనే దానిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకుం టున్నామన్నారు. వర్షాలు విస్తారంగా కురవ డం, నది ఎగువ ప్రాజెక్టుల నుంచి నీరు వి డుదల కావడంతో ప్రాణహిత ఉధృతంగా పె రుగుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం న స్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏ ర్పాటు చేశామన్నారు. సహాయం కోసం ప్ర జలు కంట్రోల్ రూమ్ 08736-250501లో సంప్రదించవచ్చని తెలిపారు. వరద ప్రభావి త ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలందిస్తుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాగా గ్రామాల్లోని పలువురు రైతులు తమ పంటలు పూర్తిగా నీట మునిగి నష్టం జరిగిందని ఆదుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో లక్ష్మయ్య, ఏవో సాయికృష్ణ, సీఐ బన్సీలాల్, ఎస్ఐ రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

రహదారులపై పశువులు.. ప్రమాదాలకు నెలవులు

- రోడ్లపైకి రాకుండా చూసుకోవాలని పోలీసుల విస్తృత ప్రచారం 7



పాఠశాల వాహనం బోల్తా...

- పలువురు విద్యార్థులకు గాయాలు 6

చదువు మానేసిన వారు మళ్లీ చదువుకోవచ్చు



ఎమావేశంలో మాట్లాడుతున్న టాస్ రాష్ట్ర ప్రతినిధి వెంకయ్య

కాసిపేట,జూలై11(ఆంధ్రజ్యోతి): సామాజిక, ఆర్థిక పరిస్థితుల వల్ల చదువు మానేసినవారు ఓపెన్ స్కూల్ విద్యావిధానం ద్వారా మళ్లీ చదువుకునే అవకాశం ఉందని తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ (టాస్) రాష్ట్ర ప్రతినిధి వెంకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహిళ సంఘాలకుచదువు పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కొన్ని కారణాల వల్ల మధ్యలోనే చదువుకు దూరమవుతున్నారు. అలా చదువు మానేసిన వారు పదోతరగతి, ఇంటర్‌మీడియట్‌లో చదువాలను కునేవారు సమీప ఓపెన్‌స్కూల్‌లోఅడ్మిషన్ పొంది చదువుకోవచ్చునన్నారు. ఓపెన్‌స్కూల్ తరగుతుల్లో పాసైనవారికి ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో అవకాశం దొరుకుతుందన్నారు. అనంతరం నిరాక్షరాస్యులైన వారిని గుర్తించి ఉల్లాస్‌యాప్‌లో పేర్లన మోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టాస్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్, వయోజన విద్యాజిల్లా అధికారి పురుషోత్తంనాయక్, ఎంపీడీవో సత్య నారాయణసింగ్, ఎం ఈ వో వెంకటే శ్వరస్వామి, ఎడ్యూకేట్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ హైమద్, ఎంపీవోసప్దర్ అలీ, డీఆర్‌పీ బండ శాంకారి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇసుక డంపింగ్‌యార్డు కాదు..

గోదావరి ఇసుక రీచ్ కావాలి..

- బీజేపీ నాయకుల బైఠాయింపు



చెన్నూరులో రోడ్డుపై బైఠాయించిన బీజేపీ నాయకులు ట్రాక్టర్ డ్రైవర్లు

చెన్నూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరులో ఇసుక డంపింగ్‌యార్డు వద్దని గోదావరి ఇసుక రీచ్ కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. చెన్నూరు పట్టణంలో గోదావరి ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్న ట్రాక్టర్ యాజమానులు శుక్రవారం భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మైనింగ్ ఏడీ చెన్నూరులో ప్రెస్‌మీట్ పెట్టి ఇసుక డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని డీడీ కట్టి కొనుక్కోవాలని చెప్పడం సిగ్గు చేటన్నారు. తలాపున ఉన్న గోదావరిలో ఉన్న ఇసుకను స్థానికులు డంపింగ్ యార్డులోని ఇసుకను కిలోల లెక్కన కొనుగోలు చేయాలా అని ప్రశ్నించారు. ఇక్కడ ఇసుకను హైద్రాబాద్ వాళ్లు వాడు కోవచ్చని, ఇతర ప్రాం తాలకు తరలించవచ్చని కానీ చెన్నూరు ప్రజలలు మాత్రం ఇసుకను తీసుకోవడం నేరమా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రిగా కొనసాగుతున్న వివేక్‌వెంకటస్వామి ఈ విషయం పై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్టం ఏర్పాటు కాక ముందు గోదావరి ఇసుకను సింగరేణి లీజులో ఉన్నా ఫ్రీగా చెన్నూరు ప్రజలు వాడుకున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం పుణ్య మాని చెన్నూరు ప్రజలకు కష్టాలు వచ్చాయన్నారు. చెన్నూ రు గోదావరి వద్ద ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసి ట్రాక్టర్ యజమానులకు, ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడు బత్తుల సమ్మయ్య, పట్టణ మాజీ అధ్యక్షుడు జాడి తిరుపతి, నాయకులు చారి, రాజేశ్వర్, శ్రీనివాస్ ఉన్నారు.